


మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

ఆదివారం 27 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2




# శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా పేద ప్రజలకు సేవలు



భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా ఆర్యవైశ్యుల తో పాటు పేద ప్రజలకు సైతం సేవలు అందించనున్నట్లు శ్రీ వాసవి రక్షణ కవచం గౌరవ సలహాదారులు తప్పీ గాంధీ, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్ లు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో శ్రీ వాసవి రక్షణ కవచం నిర్వహకులు బచ్చు పురుషోత్తం ఆధ్వర్యంలో ఆయన స్నేహితురాలు విజయలక్ష్మి కోరిక మేరకు పేద ప్రజలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా పేద ఆర్యవైశ్యులకు విద్య వైద్యం ఆర్థిక అవసరాలకు సహాయం చేయడంతో పాటు, పేద ప్రజలకు సైతం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సుమారుగా 200 మంది పేదలకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీ వాసవి రక్షణ కవచంలో కేవలం నెలకు రూ.100 చెల్లించి సభ్యులుగా చేరవచ్చు అని తెలిపారు. అట్టడుగు వర్గాన ఉన్న పేద ఆర్యవైశ్యులకు సహాయం చేసే ఈ రక్షణ కవచం లో భాగస్వామ్యం కావాలన్నారు. ఇప్పటివరకు సుమారుగా 185 మంది సభ్యులు గా చేరడం జరిగింది అని తెలిపారు. ఎవరైనా పుట్టినరోజు, పెళ్లిరోజు, జ్ఞాపకార్థము సమయాలలో ఆసక్తి గల వారి పేరున పేద ప్రజలకు మీరు కోరిన విధంగా సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి రక్షణ కవచం సేవా రత్నాలు చల్లా సత్యనారాయణ, మిట్టపల్లి రమేష్, దేవరశెట్టి నాగరాజు, సోమ ప్రవీణ్ కుమార్, గోరంట్ల శ్రీనివాస్ ,కక్కిరేణి ప్రసాద్, వీరవెల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి



భానుపురి /సూర్యాపేట టౌన్

శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని వేదాంత భజన మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఆలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా వేదాంత భజన మందిరం ఆలయంలో నెలకొల్పిన వినాయకుని లడ్డూ ని భానుపురి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు 3 లక్షల 21 వేల రూపాయలకు దక్కించుకోవడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలు ఆయూర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని తెలిపారు. కార్యక్రమంలో వేదాంత భజన మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, షీలా శంకర్, సోమ సుమన్, అర్చకులు సింగరాచార్యులు, రాఘవాచార్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాస్, గుండా వెంకన్న, సోమా ప్రవీణ్,కక్కిరేణి ప్రసాద్, ఈగ వెంకటేశ్వర్లు, సోమ సోమేశ్వరరావు, సోమ నరసింహరావు, బిక్కుమల్ల సంతోష్, చల్లా సత్యనారాయణ, కుంచపర్తి రాజశేఖర్, వీరవెల్లి ఉమా, డోగుపర్తి ప్రవీణ్, బోనగిరి కృష్ణ, వీర్లపాటి వెంకటేశ్వర్లు, కొత్త వెంకన్న, బెలిదే అంజయ్య, తోట లక్ష్మీ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న సూర్యాపేటకు చాగంటి కోటేశ్వరరావు



ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేందుకు సూర్యాపేట సేవా, ఆధ్యాత్మిక మిత్రమండలి ఆధ్వర్యంలో చాగంటి కోటేశ్వరరావు దేవ మహత్యం' ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మిత్రమండలి అధ్యక్షుడు బొమ్మిడి అశోక్ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 1వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సాయిబాబా ఆలయం పక్కన ఉన్న రవి మహల్‌లో ప్రవచనం కొనసాగుతుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా సూర్యాపేట ప్రజలు చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాన్ని ప్రత్యక్షంగా వినాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో 2024లో గరికపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల మన్ననలు పొందామని తెలిపారు. అదే విధంగా చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాన్ని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆధ్యాత్మిక చింతన పొందాలని కోరారు. ప్రవచనానికి వచ్చే భక్తులు సమయపాలన పాటించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా వచ్చిన వారికి మాత్రమే హాల్‌లోని పైభాగంలో సీటింగ్ అవకాశం ఉంటుందని, హాల్‌లో ఎన్ని కుర్చీలు సరిపోతాయో అన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హాల్‌లో స్థలం సరిపోని వారి కోసం కింద భోజనశాలలో, బయట మరో ప్రాంతంలో పెద్ద తెరలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆలస్యంగా వచ్చి పైభాగంలోకి వెళ్లేందుకు ప్రయత్నించి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని భక్తులను కోరారు. అందరూ నిర్వాహకులకు సహకరిస్తే భవిష్యత్‌లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రవి మహల్ నిర్వాహకుడు రవన్న అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అశోక్ అన్నారు. కార్యక్రమం కోసం అడిగిన వెంటనే ఎలాంటి రుసుము తీసుకోకుండా ఫంక్షన్ హాల్‌ను అందించడంతో పాటు ప్రతి పనిలోనూ సహకరిస్తూ, అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట సేవా, ఆధ్యాత్మిక మిత్రమండలి తరఫున రవన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీరవేల్లి విజయ్ శంకర్, కోశాధికారి నూకల శైలేందర్, వాస చంద్రశేఖర్, ఇమ్మడి సందీప్, బొమ్మిడి సంతోష్, గూండా సుజన్, కిషోర్, రోహిత్, శంకర్, దుర్గాప్రసాద్, తూముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# సమాజానికి పరిశుభ్రమైన పర్యావరణమే పునాది







భానుపురి/సూర్యాపేట టౌన్

ఆరోగ్యకరమైన సమాజానికి పరిశుభ్రమైన పర్యావరణమే పునాదని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. భారతీయ నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్‌సీ) పాఠ్య ప్రణాళికలో భాగంగా భవానీ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ రీసైక్లింగ్, మురుగునీటి శుద్ధి కేంద్రాలను సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. నర్సింగ్ విద్యార్థులకు ఆసుపత్రి సేవలతో పాటు పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణ బాధ్యతపై అవగాహన ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ఘన వ్యర్థాలను వేరు చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం, ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, మురుగునీటి శుద్ధి ప్రక్రియలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా క్షేత్రస్థాయి అవగాహన పొందారని పేర్కొన్నారు. తాము నేర్చుకున్న పర్యావరణ పరిరక్షణ అంశాలను సమాజంలో ప్రజలకు కూడా వివరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివ ప్రసాద్ విద్యార్థులకు వివిధ వ్యర్థాల నిర్వహణ విధానాలను వివరించారు. భవానీ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మతకల చలపతిరావు ప్రత్యేక చొరవ, మార్గదర్శకత్వంతో ఫీల్డ్ విజిట్ నిర్వహించినట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ సారథి, ప్రిన్సిపాల్ కీర్తన, సౌమ్య, జానకి, సిరీష, శైలజ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై ప్రాయోగిక అవగాహన పొందారు.

# బుల్లెట్ ట్రైన్ సాధించేవరకు విశ్రమించేది లేదు

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్‌ను సాధించాలనే డిమాండ్‌తో కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలుశనివారం 44వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు బుల్లెట్ ట్రైన్ సాధన కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి రాజా, నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తదితరులు సంఘీభావం తెలిపారు.బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మొదటి అలైన్మెంట్ను కొనసాగించాలని కోరారు.సూర్యాపేట జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న ఈ డిమాండ్ సాధించే వరకు ఉద్యమాన్ని వివిధ రూపాల్లో కొనసాగిస్తామని తెలిపారు.గత రెండు నెలలకు పైగా రోజులుగా దీక్షలు, నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో బుల్లెట్ ట్రైన్ సాధన కమిటీ సభ్యులతో పాటు పలువురు ప్రజాసంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి



సంఘీభావం తెలిపారు. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం గుర్తించి బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని సూర్యాపేట మీదుగా ఏర్పాటు చేయాలని వారు కోరారు.బుల్లెట్ ట్రైన్ సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, లక్ష్యం సాధించే వరకు విశ్రమించేది లేదని ఉద్యమకారులు స్పష్టం చేశారు .ఈ దీక్షకు సంఘీభావం తెలిపి నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం వెంకన్న సాయంత్రం ఐదు గంటలకు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ దీక్షలో వెలగబోయిన సైదులు, దూదిపాల ప్రవీణ్, పేరూరు లింగయ్య, జంపాల శ్రీనివాస్, గోపి నాగరాజు రాజేష్, నరేష్ గోపాల్ అంజయ్య ఆనంద్ లక్ష్మీనారాయణ సీతారాములు శ్రీకాంత్ యశ్వంత్ తదితరులు కూర్చున్నారు. సంఘీభావంగాచలమల నరసింహ,బండారి డేవిడ్ కుమార్,మట్టిపల్లి సైదులు,వెలుగు వనిత, జర్నలిస్టులు భూపతి రాములు, కందుకూరి యాదగిరి,సట్టు నాగయ్య,భయ్యా మల్లికార్జున్, వాసు,గట్టిగుండ్ల రాము రవీందర్ నాయక్ లు సంఘీభావం తెలిపారు.

# చిట్యాల (చాకలి) ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలకు ఉద్యమిద్దాం

భానుపురి/సూర్యాపేట టౌన్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, పేదలు, రైతుల హక్కుల కోసం భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కామ్రేడ్ చిట్యాల (చాకలి) ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలకు ఉద్దమిద్దామని ఆమె 131వ జయంతి సందర్భంగా సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్మ బిక్షం భవనంలో ఆమె ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చిట్యాల (చాకలి) ఐలమ్మ జీవితం తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చెరగని అధ్యాయమని అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు ఉద్యమం ప్రజలను సంఘటితం చేస్తూ పోరాటాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తిని నేటి యువతరం ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కామ్రేడ్ ఐలమ్మ ఆశయాలను కొనసాగించడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత, పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. దోపిడీ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య,




లౌకిక, సామాజిక న్యాయ విలువలను కాపాడేందుకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు దంతాల రాంబాబు, ఏ ఐ టి యు సి గౌరవ అధ్యక్షులు చామల అశోక్ కుమార్, చివేముల మండల కార్యదర్శి ఖమ్మం పాటి రాము, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడెల్లి శ్రీకాంత్, అయితగాని కామేష్, గాలి రామకృష్ణ, మైలరపు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నరసింహ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప పోరాట యోధురాలని అన్నారు. సామాజిక అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం, జీవితంలో ఎదురైన ఎన్నో కష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్న తీరు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట పటిమ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆర్ఐ జానయ్య, ఫింగర్‌ప్రింట్స్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ఆర్ఎస్ఐ అన్వర్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ ఉంచిన డిజిల్ స్వాధీనం

కట్టంగూర్, సెప్టెంబర్ 26:




నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లలో అక్రమంగా భారీగా నిలువ ఉంచిన డిజిల్ ను సివిల్ సప్లై అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మండల పరిధిలోని ఐటిపాముల గ్రామంలో నారగోని సంధ్య, యాదమ్మలతో పాటు దొమ్మాటి మంగమ్మల ఇళ్లల్లో భారీగా విలువ ఉంచిన 2700 లీటర్ల డీజిల్ ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో పౌర సరఫరాల విభాగం నకిరేకల్ డిటి రాచకొండ జ్యోతి, నల్గొండ ఆర్ ఐ శ్రీగిరి కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మునాస సత్యనారాయణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

భానుపురి/సూర్యాపేట కల్చరల్

శ్రీ దుర్గా దేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఉప్పల గురునాథం తెలిపారు. శనివారం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు దుర్గాదేవి, బంగారు మైసమ్మ అమ్మవార్లకు వడిబియ్యం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలోని శాంతినగర్లో నూతనంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయమును నిర్మించినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని తరించాలన్నారు. త్రిశక్తి వనిత గ్రూపు ఆధ్వర్యంలో దేవాలయం కు దాతలు పసుపర్తి కృష్ణమూర్తి జ్యోతి,శ్రీనివాసు,దీపిక దంపతులు ఆలయం కు 2 బీరువాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఉప్పల వెంకటేశ్వర్లు, ఉప్పల జనార్ధన్ , ఉప్పల సంతోష్ , మంచాల రంగయ్య,గుండా



రమేష్ ,తల్లాడ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు



కట్టంగూర్, సెప్టెంబర్ 26:

సాయుధ పోరాట యో దురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎంపీడీఓ గంట అంజన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, త్యాగాలు అమూల్యమైనవని కొనియాడారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనపై, దొరల అరాచకాలపై ఆమె వీరోచితంగా సాగించిన పోరాటం భావితరాలకు నిరంతరం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా చైతన్యానికి, హక్కుల పోరాటానికి ఐలమ్మ నిలువెత్తు ప్రతీకగా నిలిచారని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ భోనగిరి రమేష్, ఎంపీఓ కళ్ళేపురం స్వరూపారాణి, టైపిస్టు వాణి, జూనియర్ అసిస్టెంట్ నక్కా శివ శంకర్, కంప్యూటర్ ఆపరేటర్లు గోవింద్, లక్ష్మణ్, శేఖర్, శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది కంచర్ల శంకర్, సంతోష , కట్టంగూర్ గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ చిత్తలూరి జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

